ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 14, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

## ఆర్ఐ కార్యాలయన్ని సీపీ ఆకస్మిక తనిఖీ



కరీంనగర్ క్రైం, జూన్ 13, ప్రజాజ్యోతి: కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీస్ హెడ్ క్వార్టర్స్‌తో పాటు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ల (ఆర్ఐ) కార్యాల య ాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లోని




# 'ప్రైవేటు' దోపిడీ

- ప్రైవేట్ విద్యాసంస్థల్లో అడ్డగోలు ఫీజులు
- తల్లిదండ్రులపై పెరుగుతున్న ఆర్థిక భారం
- అడ్మిషన్ ఫీజుల పేరిట 10 నుండి 15వేల వరకు వసూళ్లు
- కార్పొరేట్ మాటున లక్షల్లో ఫీజుల వసూళ్లు
- పుస్తకాల విక్రయాల్లో భారీ వ్యాపారం
- డ్రెస్ కోడ్ పేరుతో వస్త్ర వ్యాపారులతో కుమ్మక్కు?

కరీంనగర్ బ్యూరో,జూన్ 13 (ప్రజాజ్యోతి ) విద్యను సమాజ అభివృద్ధికి మూలస్తంభంగా భావించినప్పటికీ, ప్రస్తుతం అనేక ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చేశాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అడ్మిషన్ల సీజన్ ప్రారంభం కాగానే ఫీజుల పేరిట భారీ వసూళ్లు, పుస్తకాల అమ్మకాలు, యూనిఫాం కొనుగోళ్లలో నిబంధనలు, నగదు లావాదేవీలు తల్లిదండ్రులకు తలనొప్పిగా మారుతున్నాయి.

అడ్మిషన్ ఫీజుల పేరిట 10 నుండి 15 వేల వరకు వసూళ్లు?

ట్యూషన్ ఫీజులకు అదనంగా అడ్మిషన్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, ప్రాసెసింగ్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు వంటి పేర్లతో రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఈ మొత్తం ఇంకా ఎక్కువగా ఉంటోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. విద్యార్థిని చేర్చుకునే ప్రక్రియలో ఈ రుసుములు తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని ఒత్తిడి చేయడం వల్ల తల్లిదండ్రులు అప్పులు చేసి అయినా ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.



## మా పిల్లలు ప్రభుత్వ బడికే..

### - బడిబాటలో ప్రజాప్రతినిధుల ఆదర్శ నిర్ణయం

ధర్మారం, జూన్13 (ప్రజా జ్యోతి న్యూస్):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా ధర్మారం మండలంలోని పెరుకపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తామని ప్రకటించి ఆదర్శంగా నిలిచారు.



## అమావాస్య పున్నంకు వేములవాడ కు వచ్చే వారు కూడా అబివృద్ధి పై మాట్లాడుతున్నారు



## తిప్పాపురంలోబోరుబావిపూజా కార్యక్రమం




వేములవాడ,జూన్,13:ప్రజాజ్యోతి. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎంపి నిధుల నుండి మంజూరు చేయబడిన బోరు బావికి బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ కౌన్సిలర్ మైలారం శ్రీనివాస్ కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడలోని నీటి ఎద్దడిని ఎంపీ దృష్టికి తీసుకుపోయిన వెంటనే పట్టణం లో 8 బోర్లు వేయిశీచడానికి ఆదేశాలు జారీచేసి వెంటనే బోర్ బండి పంపించడం జరిగింది అన్నారు ఈ వారం రోజుల్లో 8 బోర్లకు మోటార్లు కూడా బిగించి ప్రజలకు అందుబాటులకు తీసుకు వస్తా మని అన్నారు కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వివేక్ రెడ్డి నేరెళ్ల సాయి జగన్నాథశ్ శ్రీనివాస్ కిరణ్ మొక్సిత్ శివ సాయి మల్లేశం 7వ 8వ వార్డు ప్రజలు పాల్గొన్నారు

## పల్లిమక్తలో విజయవంతంగా వడ్ల కొనుగోలు పూర్తి.



కొనరావుపేట, జూన్.13(ప్రజాజ్యోతి) కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో కొలనూర్ పాక్స్ ద్వారా వడ్లు కొనుగోలు చేసి అట్టి ధాన్యాన్ని ప్రభుత్వానికి హ్యాండోవర్ చేసి విజయవంతంగా కొనుగోలు ముగించామని తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు తమ పంటను ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించి ప్రయోజనం పొందారని కొనుగోలు కేంద్రం నిర్వహణలో సహకరించిన సిబ్బంది హమాలీలు రైతులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు భవిష్యత్తులో కూడా రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వడ్లు కొనుగోలులో ఎలాంటి జాప్యం లేకుండా గోదాముల వద్దకు వెళ్లి అధిక సంఖ్యలో హమాలీలను తెప్పించి లోడింగ్ చేశామని అలాగే కొనుగోలు చేసిన రెండు మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా రైతులకు సహకరించిన ట్యాబ్ ఆపరేటర్ యాదరావేణి పరుశరాములు ,సెంటర్ ఇన్చార్జీలు నందగిరి మినయ్య ,సిర్రం హరీష్,లకు సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి,ఉప సర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్ ఫ్యాక్స్ డైరెక్టర్ ఉత్తెం అంజయ్య,వార్డు సభ్యులు రైతులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## నాలుగు నెలల్లోరాజన్నకురూ.38.38కోట్లఆదాయం



| Sl No | Particular | Income in Crores |
|---|---|---|
| 1 | Hundiala | 8.95 |
| 2 | Kode Tickets | 7.83 |
| 3 | Kalyanam Tickets | 5.76 |
| 4 | Sale of Prasadam | 5.36 |
| 5 | Leases | 6.22 |
| 6 | Dharmashalalu | 1.03 |
| 7 | Special Darshanam | 0.97 |
| 8 | Pujalu & Others | 2.26 |
| | Total Rs | 38.38 |

వేములవాడ,జూన్,13 : ప్రజాజ్యోతి. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి 2026 జనవరి నుంచి ఏప్రిల్ వరకు మొత్తం రూ. 38. 38 కోట్ల ఆదాయం లభించి దిఇందులో హుండీల ద్వారా అత్యధికంగా రూ. 8. 95 కోట్లు, కోడె టికెట్ల ద్వారా రూ. 7. 83 కోట్లు, లీజుల ద్వారా రూ. 6. 22 కోట్లు, కల్యాణ టికెట్ల ద్వారా రూ. 5. 76 కోట్లు, ప్రసాదాల విక్రయాల ద్వారా రూ. 5. 36 కోట్లు ఆదాయం సమకూరిందిఅలాగే పూజలు, ఇతర సేవల ద్వారా రూ. 2. 26 కోట్లు, ధర్మశాలల ద్వారా రూ. 1. 03 కోట్లు, ప్రత్యేక దర్శనాల ద్వారా రూ. 0. 97 కోట్లు ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అధికారులు ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు..

## భారీ వర్షంఈదురు గాలులతో దెబ్బతిన్న గృహాలను పరిశీలించిన

# కాంగ్రెస్ జిల్లా ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి



గంభిరావుపేట జూన్ 13 (ప్రజా జ్యోతి): గంభిరావుపేట మండలం లింగన్నపేట గ్రామంలో జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫర్ష హనుమాన్లు, తో కలిసి శనివారం రోజున పరిశీలించారు. శుక్రవారం రోజు రాత్రి భారీ ఈదురుగాలులతో భారీ వర్షం పడడంతో మండలంలోని పలు గ్రామాలలో చాలా ఇల్లు దెబ్బ తిన్నాయని నష్టం జరిగిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముస్తఫా నగర్ గ్రామంలోని ముత్యాల రాజిరెడ్డికి చెందిన కోళ్ల ఫారం షెడ్ పై భారీ వృక్షం పడడంతో షెడ్యూల్ యొక్క రేకులు పగిలిపోయి తీవ్ర నష్టం జరిగింది ,ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, లింగన్నపేట గ్రామం తో పాటు తండాలో కూడా చాలా ఇల్లు దెబ్బ తిన్నాయని,అపారమైన నష్టం జరిగింది కొంతమంది ఇండ్ల పైకప్పులు లేచిపోయి చాలా ముఖ్యంగా కొత్తచంద్రంగారిల్లును పరిశీలించడం జరిగింది అని రేకులన్నీ కూడా గాలి తీవ్రతకు లేచిపోయాయని కుటుంబ సభ్యులకు పిల్లలు ఎటువంటి,నష్టంజరగకుండానే ఆస్తి నష్టం పెద్ద ఎత్తున జరిగింది కాబట్టి ప్రకృతి వైపరీత్యాల కింద ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయ సహకారం ఉండాలని వాటన్నింటికీ కూడా ఇతనితో పాటు ఈ గ్రామంలో జరిగిన ప్రతి ఇంటికి కూడా చేరే విషయం మాదిరిగా ఒక ఈ లింగన్నపేట గ్రామంలోనే కాదు ప్రకృతి వైపరీత్యాల వల్ల ఎవరికి ఎటువంటి నష్టం జరిగిన పంట నష్టం జరిగినా ఆస్తి నష్టం జరిగిన వాటిని కూడా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అని, వారికి కూడా బాసటగా నిలిచి వాళ్ళ కష్టాలకు తోడై ఉండటం తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి రావలసిన అన్ని రకాల సహాయ సహకారాలు వచ్చే విధంగా ప్రభుత్వం తీసుకున్న దృష్టికి తీసుకెళ్లి నష్టపరిహారం ఇప్పించడం జరుగుతుంది, బాధిత కుటుంబాలకు అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ పరంగా కొంచెం ఇబ్బంది కలిగి ఉండొచ్చు కానీ తప్పకుండా పార్టీ మీకు అండగా నిలబడుతుంది పార్టీ మా యొక్క స్థానిక నాయకత్వం కానీయండి ప్రభుత్వం కానీయండి ప్రతి ఒక్కరు కూడా మీకు అండగా నిలబడి మీ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటుందని, తెలియజేస్తూ వారిని ఎటువంటి అధైర్యాన్ని గురికాకుండా కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుంది ఇప్పుడు ఆర్డీఓ ఎమ్మార్వో వచ్చి త్వరలోనే దీని యొక్క నష్టపరిహారం ఏ విధంగా జరిగింది ఎంత నష్టం జరిగింది. అని పరిశీలించిన తర్వాత బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందజేస్తామని, గత పది సంవత్సరాల్లో ఏ ప్రభుత్వమైతే పరిపాలిచ్చి ఎవ్వరికి కూడా ప్రజలకు అందుబాటులో లేరు. కష్టనష్టాల్లో తోడుగా లేరు ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన నష్టాన్ని ఎప్పుడూ కూడా వాళ్ళు నష్టపరిహారం అందించలేదని, అతివృష్టి అనావృష్టి వల్ల జరిగిన పంట నష్టాన్ని కూడా ఎక్కడ కూడా వారు అండగాలేరు నష్టపరిహాన్ని ఇవ్వలేదు అని అన్నారు. ఇప్పుడు నష్టపోయిన బాధితులకు కూడా ఇందిరమ్మ ఇళ్లలో ఇల్లు ఇచ్చే ప్రయత్నం చేస్తామని లబ్ధిదారుడు కొత్త చంద్రం తో పాటు పలువురు బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మారుతి రెడ్డి. ఆర్ఐ సత్యం సిబ్బంది స్థానిక ఎస్సై శ్రీకాంత్ వివిధ గ్రామాల సర్పంచులు మహేష్, ఎల్లయ్య, ఉప సర్పంచ్లు నర్సింలు, బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడభాస్కర్, మండల యూత్ అధ్యక్షులుగంగి స్వామి, అంజిరెడ్డి, వేషాల వెంకటి, ఏఎంసి డైరెక్టర్ అజాశీ, గుడి కాడి బాలయ్య, తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించిన బీజేపీ శ్రేణులు




తిమ్మాపూర్ జూన్ 13 (ప్రజాజ్యోతి ):- దేశాభివృద్ధి, సేవా స్వచ్ఛత దిశగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాసేవలో 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా , కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు శనివారం స్థానిక ఎల్ ఎమ్ డి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చనే ఉద్దేశంతో బిజెపి శ్రేణులు శ్రమదానాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ శ్రేణులు పరిసరాలను శుభ్రం చేసి, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ఊడ్చి వేసారు. కేవలం ప్రభుత్వాలపైనే ఆధారపడకు ఒడా, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా శ్రమదానం చేయాలని వారుపిలుపునిచ్చారు .విద్యార్థులు చదువుకునే విద్యాసంస్థలు దేవాలయాలతో సమానం అని. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే విద్యార్థులకు ఏకాగ్రత, మంచి ఆరోగ్యం సిద్ధిస్తాయనీ,రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా చెప్పారు. ఈ ప్రోగ్రాం లో బీజేవైఎం నాయకులు దురిశెట్టి అజయ్, కుంటమల్ల ప్రేమ్ చంద్,చింతం అంజి, బూడిద శివ తదితరులు పాల్గొన్నారు.

# పూసల కులానికి 'డీఎన్‌టీ' హోదా చారిత్రాత్మక విజయం

-- హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన పూసల సంఘం నాయకులు

-సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు చిత్రపటాలకు పాలాభిషేకం



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్13: ప్రజా జ్యోతి;** తెలంగాణ రాష్ట్రంలోని సంచార జాతుల సంక్షేమ చరిత్రలో ఒక నూతన అధ్యాయం ఆవిష్కృతమైంది. దశాబ్దాలుగా సామాజిక గుర్తింపు కోసం ఎదురుచూస్తున్న పూసల కులాన్ని 'డీనోటిఫైడ్ నోమాడిక్ ట్రైబ్స్' (డీఎన్టీ) జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల పెద్దపల్లి జిల్లా కేంద్రంలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, పెద్దపల్లి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద పూసల సంఘం నాయకులు సంబరాలు జరుపుకున్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నాయకులు, అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుడ్ల సమ్మయ్య మాట్లాడుతూ, "సుమారు 150 ఏళ్లుగా సరైన సామాజిక గుర్తింపు లేక, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్న సంచార జాతులకు ఈ నిర్ణయం ఒక గొప్ప ఊరటనిస్తుంది. ఇది మా హక్కుల సాధనలో చారిత్రాత్మక ఘట్టం" అని అభివర్ణించారు. 30 జనవరి 2026న బీసీ కమిషన్ సమగ్ర అధ్యయనం చేపట్టి, పూసల కులంతో సహా మొత్తం 51 కులాలను డీఎన్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి సిఫారసు చేసిందన్నారు. దీనితో మే 4న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదం తెలిపగా, తాజాగా అధికారిక గెజెట్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఇకపై సామాజిక, విద్యా, ఆర్థిక రంగాల్లో సంచార జాతులు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని నాయకులు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఇకపై మరింత సమర్థవంతంగా తమ వర్గాలకు అందుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పూసల సంఘం రాష్ట్ర నాయకులు గుడ్ల సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు పొదిల కుమారస్వామి, ఉపాధ్యక్షుడు పట్టెం నరసయ్య, ప్రధాన కార్యదర్శి గుంటిపల్లి ప్రశాంత్, కోశాధికారి జగన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చేని కేశవులు, పట్టణ సంఘం అధ్యక్షుడు నాగిశెట్టి శ్రీనివాస్, కోనేటి శ్రీనివాస్, గుడ్ల దుర్గేశం, నాగిశెట్టి నాగేష్, గుడ్ల శ్రీనివాస్, ముద్రకోల తిరుపతి, ముద్రకోల రమేష్, చేని సాయి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వేములవాడలోశివనామస్మరణతోమారుమోగినభీమేశ్వరాలయం



**వేములవాడ,జూన్,13:ప్రజాజ్యోతి.** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసిపోయింది. శనివారం మాస శివరాత్రి, శని త్రయోదశి పర్వదినాలు ఒకే రోజు రావడం, దీనికితోడు వేసవి సెలవులు, రెండో శనివారం సెలవు దినం కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు కావడంతో తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసరాలు భక్తజనసందోహంగా మారాయి. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కోడెమొక్కులు, తలనీలాల సమర్పణ, అభిషేకాలు, అన్నపూజ, నిత్య కళ్యాణం, చండీ హోమం, కుంకుమ పూజలతో పాటు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం, లింగార్చనలు వైభవంగా సాగాయి. శని త్రయోదశిని పురస్కరించుకుని భక్తులు స్వామివారికి నువ్వుల నూనె, పాలు, పవిత్ర జలాలతో అభిషేకాలు నిర్వహించారు. శనిదోష నివారణ కోసం నవధాన్యాలు, నల్ల వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. నవగ్రహాలు, శనేశ్వర స్వామివార్లకు ప్రత్యేక అ-ర్చనలు జరిగాయి. ఆలయ ప్రాంగణంలోని నవగ్రహాలకు ప్రతీకగా భావించే తొమ్మిది చెట్లకు భక్తులు ప్రదక్షిణలు చేశారు. అనంతరం శ్రీ ఆంజనేయ స్వామివారికి 11 ప్రదక్షిణలు నిర్వహించి, తిరిగి భీమేశ్వర స్వామికి అభిషేకాలు సమర్పించారు. భీమేశ్వర స్వామి దర్శనానంతరం భక్తులు ఆలయ అనుబంధ దేవత అయిన శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని, మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లను ఆమె స్వయంగా పర్యవేక్షించారు. మాస శివరాత్రి సందర్భంగా ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం మహా లింగార్చన కార్యక్రమం వైభవంగా జరగనుంది. రాజన్న ఆలయ అభివృద్ధిని కాంక్షిస్తూ ఆలయ అర్చకులు, వేద పండితులు సాయంత్ర వేళ ఏకాంతంగా 365 జ్యోతులు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. శైవ సంప్రదాయం ప్రకారం ప్రతి నెల కృష్ణ పక్ష చతుర్దశి తిథిని మాస శివరాత్రిగా ఆచరిస్తారు. ఈ రోజున ఉపవాసం, శివనామస్మరణ, రుద్రాభిషేకం, జాగరణ చేయడం ద్వారా పాప విమోచనం కలిగి ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. అలాగే శనివారం రోజున త్రయోదశి తిథి కలిసివచ్చిన రోజును శని త్రయోదశిగా పిలుస్తారు. ఈ రోజున నువ్వుల నూనెతో దీపారాధన, అభిషేకాలు చేయడం, నవధాన్యాలు, నల్ల వస్త్రాలు సమర్పించడం ద్వారా శని దోషాలు, గ్రహపీడలు తొలగి శుభఫలితాలు కలుగుతాయని, నవగ్రహాలకు పూజలు, ఆంజనేయ స్వామికి 11 ప్రదక్షిణలు చేయడం ద్వారా సకల శుభాలు కలుగుతాయని పురాణాలు పేర్కొంటున్నాయి.

# దాసరపు కొముర‌మ్మ అవయవ దానం మానవత్వానికి మరణం లేదు



శంకరపట్నం జూన్13 (ప్రజా జ్యోతి) కరీంనగర్ జిల్లా శం కరపట్నం మం డలంమొ లం గూరు నివాసి దాని ారపు కొముర మ్మ (60) గారు అనా రోగ్యంతో మం ణం .గుం డెని ండా బాధ ఉన్నా సమాజహితం కాంక్షించి కొమురమ్మ దేహదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు.సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కాలేజీకి శరీరదానం చేసిన కుటుంబం..అభినందనలు తెలిపిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు... తేది 13.6.26 రోజు కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మం డలం, మొలంగూర్ గ్రామ నివాసి దాసారపు కొమురమ్మ గారు అనారోగ్యంతో మరనించగా, వారి సోదరుడు కనకం రమణయ్య గారు శరీర దానంపై కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించగా ఒప్పుకోవడంతో, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కాలేజీ వారి అంబులెన్స్ తెప్పించి పార్థీవ దేహాన్ని అక్కడకు తరలించడం జరిగింది. ఎంతో పెద్ద మనస్సుతో, మానవత్వంతో ముందుకు వచ్చి దాసారపు కొమురమ్మ గారి శరీర దానం చేసిన భర్త మధునయ్య, కుమారులు కోడండ్లు దాసారపు సాగర్ లలిత,అంజన్ సుమలత, మనుమలు శివస్వామి, బాలాజీ, మనుమరాలు మోక్షిత, సోదరులు కనకం రమణయ్య, శ్రీనివాస్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి, ఎస్ రాజ కనకయ్య, యన్.కనకయ్య, ప్రభాకర్ అభినందనలు ధన్యవాదాలు తెల్పడం జరిగింది.

# పోతిరెడ్డిపల్లిలో అగ్నిప్రమాదం.. విద్యుత్ మోటార్లు, వైర్లు, పైపులు దగ్ధం



**వీణవంక, జూన్13 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానిక రైతు తాళ్లపల్లి రాజు గమనించి వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఇంజన్‌తో సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే అప్పటికే మంటలు వ్యాపించి రైతులు తాళ్లపల్లి రాజు, చేపూరి సమ్మయ్య, బండారి శ్రీనివాస్‌లకు చెందిన విద్యుత్ మోటార్లు, విద్యుత్ వైర్లు, పైపులు కాలిబూడిదయ్యాయి. ఈ ఘటనలో రైతులకు గణనీయమైన ఆస్తి నష్టం వాటిల్లిందని గ్రామస్తులు తెలిపారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఆదుకుని తక్షణ ఆర్థిక సహాయం అందించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వీణవంక పోలీసుల దాడి.. 50 ట్రిప్పుల అక్రమ ఇసుక స్వాధీనం



**వీణవంక , జూన్ 13 ( ప్రజాజ్యోతి )** వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండపాక గ్రామంలో శనివారం అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు. వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్ కానిస్టేబుళ్లు ఆంజనేయులు, వినీత్‌తో పాటు పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సల్పల సమ్మయ్య, అలువాల గిరి, నలగాసు శ్రీనివాస్, మేడదుల రాజు, నాగుల రాజు వద్ద ఉన్న సుమారు 50 ట్రిప్పుల ఇసుకను స్వాధీనం చేసుకుని తహసీల్దార్‌కు అప్పగించారు. అలాగే మానేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను లిఫ్ట్ చేస్తున్న సల్పల అశోక్, గోదె రాజేందర్‌కు చెందిన రెండు ఎక్స్‌కవేటర్లను, నాగుల సదయ్యకు చెందిన ట్రాక్టర్‌ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు, రవాణా చేపట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ ఇసుక రవాణాపై నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు.

## రేణిగుంటలో ఇసుక రీచ్ ప్రారంభం



**తిమ్మాపూర్ జూన్ 13 ( ప్రజాజ్యోతి ) :-**కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో గనుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్‌ను శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రేణికుంట సర్పంచ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇసుక రీచ్ ద్వారా స్థానిక యువతకు, గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రీచ్ నిర్వహించడం వల్ల గ్రామానికే కాకుండా రాష్ట్రానికి కూడా ఆదాయం సమకూరుతుందన్నారు . ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా కార్యకలాపాలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాబివృద్ధి, ప్రజల జీవనోపాధి మెరుగుదల కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇసుక ట్రాక్టర్లు నడుపుకొని జీవనం సాగించే వారికి ఇదొక మంచి అవకాశమని, తాగి ట్రాక్టర్లు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని ఆయన సూచించారు. మితిమీరిన వేగంతో ట్రాక్టర్ నడపకూడదని, అతివేగమే ప్రమాదాలకు హేతువు అని ఆయన గుర్తు చేశారు. ఇసుక ట్రాక్టర్లను పోలీసులు ఆపినప్పుడు వాటికి సంబంధించిన పత్రాలను చూపించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ్ కుమార్,ఎస్ఐ అన్వర్, రేణికుంట సర్పంచ్ ఎలుక ఆంజనేయులు, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి గనుల శాఖ ఆర్ఐ తోపాటు తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,పార్టీ నాయకులు రాములు యాదవ్, ఎల్క రాజు,తుమ్మనపల్లి శ్రీనివాసరావు,గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, తమ్మినవేని రమేష్, కంది అశోక్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ ప్రమాద బాధితుల మృతదేహాలను త్వరగా స్వస్థలాలకు పంపించాలి

### – ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం



**కరీంనగర్ బ్యూరో,, జూన్ 13 (ప్రజాజ్యోతి )** ఇటీవల దుబాయ్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగిత్యాల జిల్లాకు చెందిన ముగ్గురు వలస కార్మికుల మృతదేహాలను త్వరితగతిన స్వస్థలాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం దుబాయ్‌లోని ప్రముఖ ఆసుపత్రి ప్రతినిధులను కోరారు. దుబాయ్ పర్యటనలో భాగంగా శుక్రవారం ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ప్రమాద బాధితుల మృతదేహాలను పరిశీలించి కుటుంబ సభ్యుల పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రమాదంలో మృతి చెందిన ఐదుగురు బాధితుల కుటుంబాలకు, గాయపడిన తొమ్మిది మంది క్షతగాత్రులకు ఆర్థిక సాయం ప్రకటించిన ఆసుపత్రి యాజమాన్య సేవలను ఆయన అభినందించారు. ఆసుపత్రి చైర్మన్ డా. షంషీర్ వయలిల్ అందుబాటులో లేకపోవడంతో సంస్థ ప్రతినిధులు విజయ్‌కుమార్, అహ్మద్ బిన్ సులేమాన్, ఉన్నికృట్టిడ్, డా. పంకజ్ కుమార్ భట్‌లను కలిసి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బాధిత కుటుంబాలకు ప్రకటించిన ఆర్థిక సాయాన్ని హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రతినిధులను హైదరాబాద్‌కు రావాలని ఎమ్మెల్యే ఆహ్వానించారు. ప్రమాద బాధితుల కుటుంబాలకు అండగా నిలుస్తున్న సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తల కృషిని కూడా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు సత్యంగౌడ్, సామాజిక కార్యకర్తలు శ్రీనివాస్ రావు, షామ్యూల్, సలావుద్దీన్, ఎస్వి రెడ్డి, మహిపాల్ యాదవ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దుబాయ్ పర్యటన ఏర్పాట్లలో నర్సింహులు, సత్యనారాయణ, భీంరెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు సహకరించారు.

## రాజ్యాంగ సంస్థలను బలహీనపరుస్తున్న కేంద్రం

### – అవగాహన శిబిరంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**తిమ్మాపూర్ జూన్ 13 ( ప్రజాజ్యోతి ) :-**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తోందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. శనివారం తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలోని సాయిరాం గార్డెన్‌లో సర్ పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల అవగాహన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోడీ అనుసరిస్తున్న విధానాల వల్ల రాజ్యాంగబద్ధ సంస్థల స్వతంత్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయని,ఇలాంటి తరుణంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అనుకూలురను, మైనార్టీ వర్గాలకు చెందిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించే కుట్రలో భాగంనే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) చేపట్టిందని ఆయన ఆరోపించారు. సర్ పై కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ లెవల్ ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని, ఆదమరిస్తే పార్టీకి అపార నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని, ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత బూత్ స్థాయి కార్యకర్తలపై ఉందన్నారు. గ్రామాలు, వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాలను పరిశీలించి, కొత్తగా అర్హత పొందిన యువత పేర్లు నమోదు చేయించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను గుర్తించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లకు మానకొండూర్ నియోజకవర్గ సమన్వయకర్త, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అవగాహన కల్పించారు. సర్ లోని వివిధ అంశాలపై వివరిస్తూ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. అంతే కాకుండా బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సందేహాలను నరేందర్ రెడ్డి నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ కూన శ్రీశైలం గౌడ్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్,లింగాల శ్రీనివాస్, బొడ్డు సునిల్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండారి తిరుపతి, పార్టీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్రచారి, ముస్కు ఉపేందర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్లు పులి కృష్ణ, మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్, కంది అశోక్ రెడ్డి, టి. రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, తొర్తి అరవింద్ తోపాటు పార్టీ జిల్లా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉప సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ డైరెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన హరికృష్ణ రెడ్డి

**ఇల్లంతకుంట జూన్ 13(ప్రజజ్యోతి)** నిజాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) డైరెక్టర్ గా నియమితులైన శ్రీ రాహుల్ దేవరాజ్ ని శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కు చెందిన సీపీఎస్ ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు, హరికృష్ణా రెడ్డి రహీంఖాన్ పెట్ గ్రామ మాజీ సర్పంచ్ కముటం రాములు ఉన్నారు, డాక్టర్ రాహుల్ నిమ్స్ 19వ డైరెక్టర్ గా నియామకం అయ్యారు, డాక్టర్ రాహుల్ యూరాలజి హెచ్ఓడి గా ఉన్నారు. గాలిపల్లి గ్రామానికి చెందిన కరీంనగర్ తొలి ఎంపీ బద్దం ఎల్లా రెడ్డి మనవడు.



# విజ్ఞానాన్ని స్వచ్ఛందంగా ఆస్వాదిస్తేనే విజేతలుగా నిలుస్తారు

## – లయన్ జిల్లా గవర్నర్ కోదండరామ్ సింహరాజు




కొత్తపల్లి, జూన్ 13(ప్రజాజ్యోతి) కౌమార యువతలో పాఠ్యాంశాలతో పాటు సరైన ఆధునిక జీవన నైపుణ్యాలు పెంపొందిస్తేనే విజ్ఞాన వివేక సమపన్నులు అవుతూ రేపటి భారతదేశానికి సమర్థవంతమైన నాయకత్వం అందిస్తారని లయన్ జిల్లా గవర్నర్ లయన్ సింహరాజు కోదండరామ్ అన్నారు. శనివారం స్థానిక సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాటశాల ప్రాంగణంలో శాతవాహన లయన్స్ క్లబ్ నిర్వహించిన ప్రతిష్ఠాత్మక రెండు రోజుల లయన్స్ క్వెస్ట్ టీచర్ ట్రైనింగ్ వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ టీన్ ఏజ్ యువతలో సామాజిక భావోద్వేగాలను నియంత్రిస్తూ దానికి అనుగుణంగా వారి మానసిక స్థాయిని సరైన పద్ధతిలో మార్గదర్శనం చేయడానికి లయన్స్ క్వెస్ట్ శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. కౌమార యువతలో వ్యక్తిగత శారీరక, మానసిక, భావోద్వేగ సమతుల్యత సాధించేందుకు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాస శిక్షణ అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని లయన్స్ క్వెస్ట్ శిక్షణ దోహదపడుతుందని విశిష్ట అతిథిగా హాజరైన లయన్ ఎం భద్రేశం అన్నారు. ఈ సందర్భంగా మరో విశిష్ట అతిథి లయన్ ఎ శివ ప్రసాద్?, పిడిజీ మాట్లాడుతూ మార్కులు, ర్యాంకుల చుట్టు తిరుగుతున్న నేటి విద్యావిధానంలో పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి కృషి జరగడానికి లయన్స్ క్వెస్ట్ దోహదపడుతుందని, దాని ప్రయోజనాలు విద్యార్థులకు అందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ప్యారడైజ్ మరియు సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలల చైర్మన్ లయన్ డా పి ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి నిపుణులు తయారు చేసిన అంశాలతో కూడిన శిక్షణ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటామని, విద్యార్థుల్లో సానుకూల దృక్పథం అలవడానికి ఇది ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు. చైర్మన్ లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థి చుట్టు సహచరులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పౌర సమాజం వలయం ఏర్పడిందని, దీని ప్రాముఖ్యతను పిల్లలకు అవగాహన కల్పించడం శుభపరిణామం అని సూచించారు. సభాధ్యక్షత వహించిన లయన్ పి ప్రవీణ్ మాట్లాడుతూ లక్షల రూపాయలు వెచ్చించి ఉచితంగా చేస్తున్న లయన్స్ క్వెస్ట్ టీచర్ల శిక్షణకు ఈ పాఠశాల ముందుకు రావడం, చురుకుగా పనిచేయడం హర్షణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డితో పాటు శాతవాహన లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు ఎం మహేందర్, జిఎల్‌టీ కోఆర్డినేటర్ ఈ రమేష్, రీజియన్ చైర్మన్ లయన్ వి జగదీశ్వర చారి, కోశాధికారి లయన్ పి సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2–రోజుల శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రేనర్ కె రేణుకతో పాటు అతిథులను పాఠశాల యాజమాన్యం పక్షాన లయన్ పి ఫాతిమా రెడ్డి, ప్రిన్సిపల్ ప్రియదర్శినిలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సెయింట్ జాన్సన్ స్కూల్‌కు చెందిన 24 మంది, విజన్ హైస్కూలు ఉపాధ్యాయులు ఐదుగురు శిక్షణ పూర్తి చేసుకొని ధృవపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయుల అనుభవాలకు అతిథులు హర్షం వ్యక్తంచేశారు.

# కనగర్తి ప్రభుత్వ పాఠశాలలో ఉత్సాహంగా "మన బడి -- మన బాధ్యత" కార్యక్రమం




ఇల్లందకుంట, జూన్ 13(ప్రజాజ్యోతి): దేశానికి సేవా సుపరిపాలన అందిస్తూ 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో నిర్వహిస్తున్న "మన బడి -- మన బాధ్యత" కార్యక్రమం కనగర్తి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ఉత్సాహంగా నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు బీజేపీ సీనియర్ నాయకుడు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల తరగతి గదులు, ప్రాంగణాన్ని శుభ్రపరిచి ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని, తల్లిదండ్రులు తమ పిల్లలను అధిక సంఖ్యలో ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వాటి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అలాగే గత విద్యా సంవత్సరంలో నిర్వహించినట్లుగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పదో తరగతి విద్యార్థులకు ఒకే రోజు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ప్రోత్సాహం, విద్యాభివృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సేవా భావం, సుపరిపాలన స్ఫూర్తితో సమాజ హిత కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని ఆయన అన్నారు. బూత్ అధ్యక్షుడు ఉప్పుల శ్రీనివాసరెడ్డి, బండి సాంబరాజు, బచ్చల రాజమహేందర్, కంచం రాజయ్య, మట్ట అరవింద్ రెడ్డి, మాడిజోడి రవి, సామాను రామారావు, మల్లయ్య తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బావూపేట రోడ్డుపై నీళ్లు నిలుస్తున్నా పట్టించుకోకపోతే ఎలా?

- శాశ్వత పరిష్కారం చూపండి
- జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్
- రోడ్డుపై నిలిచిన నీటిని మళ్లించే పనులు ప్రారంభం




కొత్తపల్లి, జూన్13 (ప్రజాజ్యోతి) కొత్తపల్లి మండలంలోని బావుపేట వద్ద రోడ్డుపై చిన్నపాటి వర్షం వస్తే నీళ్లు నిలిచి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అసంత్రుప్తి వ్యక్తం చేశారు. ఈరోజు కరీంనగర్ నుండి సిరిసిల్ల వెళుతుండగా బావుపేట వద్ద రోడ్డుపై నీళ్లు నిలిచి సిరిసిల్ల నుండి కరీంనగర్ వరకు రాకపోకలకు, వాహనదారులకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ గమనించారు. స్వయంగా వాహనం దిగి నీళ్లు నిలిచిన చోటకు వచ్చి ఆగారు. స్థానికులతో మాట్లాడారు. గతంలోనూ ఇలాంటి పరిస్థితిని చూశానని, ఆనాడు అధికారులకు చెప్పినా తగిన చర్యలు తీసుకోకపోవడంపట్ల మంత్రి అసంత్రుప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలం మొదలు కావడంతో నిరంతరం ఈ సమస్య ఏర్పడుతుందని, స్కూళ్లు స్టార్ట్ అయితే ఆటోలు, బైక్ లకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతుందని స్థానికులు చెప్పడంతో వెంటనే బండి సంజయ్ జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేశారు. తక్షణమే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, తాత్కాలికంగా నీళ్లు నిలవకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే అధికారులను పంపించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆగమేఘాల మీద అధికారులు బావూపేట చేరుకుని రోడ్డుపై నిలిచిన నీటిని మళ్లిస్తూ వాహనదారుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పనులు ప్రారంభించారు.

## పాజుల్ నగర్ లో కాంగ్రెస్ కార్యకర్తలు సమావేశం



వేములవాడ, జూన్,13: ప్రజాజ్యోతి. వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోయినేని కరుణాకర్ ఆధ్వర్యంలో ఈరోజు పాజుల్ నగర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సమన్వయ సమావేశం జరిగింది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు గ్రామంలో కార్యకర్తలందరూ సమన్వయంతో పని చేయాలని రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చర్చించుకోవడం జరిగింది ప్రభు త్వం ప్రజలకు అన్ని విధాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదిఫాజుల్ నగర్ గ్రామానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరీ చేయించిన ఏస్ డి ఏఫ్ నిధుల ప్రొసీడింగ్స్ గౌడ సంఘానికి 4 లక్షల నిధులు. ఎస్సీ కమ్యూనిటీ హాల్ కి మూడు లక్షలు. ప్రభుత్వ పాఠ శాలకు 1,80,000 బోరు మోటర్ ఎస్సీ కాలనీలో 1,80,000 బోర్ మోటర్ . ఈజీఎస్ ద్వారా పది లక్షల రూపాయల సిసి రోడ్డులను మంజూ రీ కావడం జరిగినది ఇట్టి పనులు త్వరగా పూర్తిచేయాలని ఈ సమావేశంలో సూచించడం జరిగినది. అభివృద్ధి పనులకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు. సర్పంచ్ గడ్డం నికిత శేఖర్ చెక్కర తిరుపతి కాశీ గౌడ్ పెద్దులు. మోహన్ గోవర్ధన్ వెంకటేష్. మండల నాయకులు వకుళాభరణం శ్రీనివాస్ సర్పంచులు రంగు వెంకటేష్ గౌడ్. లింగంపల్లి సర్పంచ్ సామ తిరుపతిరెడ్డి ఎడపల్లి అనిల్. కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడుల సంరక్షణకు పౌర సమాజం కదలాలి

**– బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**




**చొప్పదండి, జూన్ 13 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ బడులు సంరక్షించడానికి పౌర సమాజం నడుం బిగించవలసిన అవసరం ఉన్నదని కార్పొరేట్ పాఠశాల ఫీజులు పేద ,మధ్యతరగతి వారికి గుదిబండగా మారుతున్నాయని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు చొప్పదండి మండలం రాగంపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ మేరకు స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం నిర్వహించి సరస్వతి మాత విగ్రహానికి పూజలు చేశారు. ప్రభుత్వ బడులలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, మౌలిక వసతులు, క్రీడా స్థలాలు ప్రైవేటు బడుల కన్నా మిన్నగా ఉన్నాయని, ప్రభుత్వ బడులను సంరక్షించుకోకపోతే భవిష్యత్తులో పేద, మధ్య తరగతి వర్గాల వారు పాఠశాల విద్యను కొనుక్కోవలసిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచడం ద్వారా వాటిని నిలుపుకోవలసిన పరిస్థితి ఉన్నదని చెప్పారు. పేద విద్యార్థులు మధ్యలోనే బడి మానివేయటం ఆందోళనకరమని, పాఠశాల స్థాయిలో డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులను బడిలో చేర్పించవలసిన బాధ్యత గ్రామ పెద్దలు స్వీకరించాలని, అప్పుడే అందరికీ విద్య అందాలన్న రాజ్యాంగ నిర్మాతల కోరిక నెరవేరుతుందని కృష్ణారెడ్డి అన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘ నరేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండేటి శివశంకర్, మండల ఉపాధ్యక్షులు సింగసాని కనకయ్య, వార్డు సభ్యులు ఆవుల శ్రీనివాస్, సిరవేని మల్లేశం నాయకులు గోపు దామోదర్ రెడ్డి, కళ్లెం లచ్చిరెడ్డి, గుండె వెంకటేష్,ఎరుకల తిరుపతి గౌడ్, గొల్లపల్లి మునీందర్, గసిగంటి రవి,మ్యాకల రాములు, రాచకొండ ఉమేష్, తడిగొప్పుల సాయి కిరణ్, పులి రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సేవలకు గుర్తింపు.. రంజిత్ కుమార్ గౌడ్‌కు నంది పురస్కారం



**జమ్మికుంట, జూన్13 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన మీడియా ప్రతినిధి గండి రంజిత్ కుమార్ గౌడ్‌కు ప్రతిష్ఠాత్మక తెలంగాణ స్ఫూర్తి నంది పురస్కారం లభించింది. జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో వరంగల్‌లోని టీఎన్‌జీవో కార్యాలయంలో ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. రెండు దశాబ్దాలుగా మీడియా రంగంలో సేవలందిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పరిష్కారానికి కృషి చేస్తున్నందుకు ఆయనను అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారుల కార్యక్రమాలను చిత్రీకరిస్తూ రాష్ట్ర సాధన కోసం జరుగుతున్న పోరాటానికి తన వంతు సహకారం అందించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.

# అమావాస్య పున్నంకు వేములవాడ కు వచ్చే వారు కూడా అభివృద్ధి పై మాట్లాడుతున్నారు



**– జీవన్ రెడ్డి సభలో అన్ని అబద్ధాలు మాట్లాడారు**

**–వచ్చే ఎన్నికల్లో వేములవాడ సిరిసిల్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం**

**– రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ,జూన్,13:ప్రజాజ్యోతి.** జీవన్ రెడ్డి వాఖ్యలకు వైఎస్సార్ ఆత్మ ఘోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. శనివారం వేములవాడ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కేటీఆర్ జీవన్ రెడ్డి కౌంటర్ గా మీడియా సమావేశం నిర్వహించారువారు మాట్లాడుతూ వేములవాడలో బిఆర్ఎస్ నిర్వహించిన సమావేశం వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. 'సర్ ' కార్యక్రమం పేరుతో నిర్వహించిన సభను బిఆర్ఎస్ నాయకులు అబద్ధాల ప్రచార వేదికగా మార్చారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్, బిఆర్ఎస్ నాయకత్వం గతంలోనూ అబద్ధాలతోనే రాజకీయ మనుగడ సాగించిందని, ప్రజలు ఆ వాస్తవాలను గుర్తించే 2023లో అధికారానికి దూరం చేశారని పేర్కొన్నారు. అయినప్పటికీ తమ తప్పులను సమీక్షించుకోకుండా మళ్లీ అసత్య ప్రచారానికి పాల్పడటం దురదృష్టకరమన్నారు. కేటీఆర్ సభ ద్వారా ఒక తప్పుడు ప్రచారనికి శ్రీకారం చుట్టారని,కేటీఆర్ కల్వకుంట్ల కుటుంబశీ మాత్రమే అబద్ధాలు ఆడతారు అనుకున్న నేడు వాళ్ళతో జీవన్ రెడ్డి కలిసిపోయారున్నారుమేము రాసిచ్చిన బాండ్ పేపర్ పై ఉన్న హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు..గత ప్రభుత్వం కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థిక దివాళా తీపిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమాన్ని ఎక్కడ కూడా ఆపకుండా పనిచేస్తున్నారని తెలిపారు.. 50 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేయానీ అప్పును కేసీఆర్ కేవలం 10 సంవత్సరాలలో చేశారన్నారు.. ఈ నేపథ్యంలో ప్రభుత్వం హామీలు అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నేతలు మాట్లాడటం ప్రజలను మోసం చేయడమేనన్నారు. 2014లో రూ. 75 వేల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని బిఆర్ఎస్‌కు అప్పగిస్తే, పదేళ్లలో రూ. 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్పి, జూరాల, ఎల్లంపల్లి వంటి అనేక ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును గొప్పగా చెప్పుకునే బిఆర్ఎస్ నాయకులు, అది నేడు కుంగిపోవడానికి కారణమైన అవినీతి, అక్రమాల గురించి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్‌లో చేరిన జీవన్ రెడ్డి వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడుతున్నారని విప్ మండిపడ్డారు. వరద కాలువను కేసీఆర్ ఆలోచనగా చెప్పడం చరిత్రను వక్రీకరించడమేనన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చొరవతోనే వరద కాలువ నిర్మాణం జరిగిందని, 2012లో ఎస్ఆర్ఎస్పి ద్వారా ఆ కాలువలో నీటిని తీసుకువచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి వేములవాడ ప్రాంతానికి నీటిని అందించే కాలువల కోసం 2005లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం రూ. 1737 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఫాజుల్‌నగర్ ప్రాజెక్టు, రుద్రంగి నాగారం చెరువు అభివృద్ధి వంటి పనులు కూడా కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిన తర్వాత కూడా దానికి సంబంధించిన లోపాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టివేయడం సరికాదన్నారు. జాతీయ డ్యామ్ భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ) సూచనల మేరకే మరమ్మతుల విషయంలో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. వేములవాడ అభివృద్ధిపై బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు పూర్తిగా నిరాధారమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజన్న ఆలయ అభివృద్ధి, పట్టణ రోడ్ల విస్తరణ, వంతెనల నిర్మాణం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఇవన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డికి అన్ని విధాలుగా అవకాశాలు కల్పించిందని, అయినప్పటికీ ఇప్పుడు పార్టీపై విమర్శలు చేయడం సరైన రాజకీయ సంస్కృతి కాదని అన్నారు. ఒక వ్యక్తి వల్లే పార్టీ నడవదని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, కార్యకర్తల బలంతో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు. కాళికోట సూరమ్మ చెరువు కోసం గతంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పోరాటాలు చేసిన విషయాన్ని జీవన్ రెడ్డి మర్చిపోయారని అన్నారు. ఒకప్పుడు తీవ్రంగా విమర్శించిన వారినే ఇప్పుడు ప్రశంసించడం ఆయన రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి ని వ్యక్తిగతంగా దూషించడం, కాంగ్రెస్ పార్టీని కించపరిచే వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక కుటుంబానికి చెందిన ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కాదని, ప్రజల కోసం పనిచేసే జాతీయ పార్టీ అని పేర్కొన్నారు. వేములవాడ ప్రజలు, రైతులు ఎంతో చైతన్యవంతులని, ఎవరి హయాంలో ఏ అభివృద్ధి జరిగిందో వారికి బాగా తెలుసని అన్నారు. గత పదేళ్లలో వెనుకబడిన వేములవాడను అభివృద్ధి బాటలో నడిపించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. బిఆర్ఎస్ సభలో చేసిన అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికే మీడియా సమావేశం నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన, సంక్షేమం, అభివృద్ధి అనే లక్ష్యాలతో ముందుకు సాగుతోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని వెల్లడించారుమాజీ మంత్రి కేటీఆర్ పాలనలో చేయని పనుల గురించి ఇప్పుడు మాట్లాడుతున్నారని, అధికారం కోల్పోయిన తర్వాత మాత్రమే ప్రజా సమస్యలు గుర్తుకు వస్తున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నాయకులు బీజేపీపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్నే లక్ష్యంగా చేసుకోవడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని ఆరోపించారు. వేములవాడ, సిరిసిల్ల నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు ప్రజలు అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి కాంగ్రెస్ వైపు ఆకర్షితులవుతున్నారని విప్ పేర్కొన్నారు. గత పదేళ్లలో వెనుకబడిన వేములవాడను అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు.

# రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బిజెపి కార్పొరేటర్లు, నాయకుల శ్రమదానం..

## – అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్ టౌన్, జూన్ 13 (ప్రజాజ్యోతి )** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా 12 సంవత్సరాల విజయవంతమైన పాలనను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం రోజున నగరంలోని 49వ డివిజన్ రాంనగర్ ప్రభుత్వ పాఠశాలలో “మన బడి - మన స్వచ్ఛ పాఠశాల” కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు బిజెపి కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు పాఠశాలలోని తరగతి గదులను, పాఠశాల పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడం తో పాటు పిచ్చిమొక్కలను తొలగించి పాఠశాల ఆవరణను మొత్తం క్లీన్ చేశారు. విద్యార్థులకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా తమ స్వచ్ఛ పాఠశాల కార్యక్రమం విజయవంతంగా కొనసాగిందని బిజెపి నేతలు ఈ సందర్భంగా అన్నారు.

**అభినందించిన కేంద్రమంత్రి బండి సంజయ్**

సిరిసిల్లలో స్వచ్ఛ పాఠశాల ప్రోగ్రాం కు వెళ్తున్న క్రమంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అకస్మాత్తుగా రాంనగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. అక్కడ జరుగుతున్న స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని పరిశీలించి, పాఠశాల శ్రమదానంలో పాల్గొన్న బీజేపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్, కర్రే పద్మ అనిల్ రావు ,బండ రమణ రెడ్డి , బోయినపల్లి ప్రవీణ్ రావు , గజ రామా శివరామ్ లతోపాటుబీజేపీ నాయకులు ఉప్పరపెల్లి శ్రీనివాస్, గుండరపు సంపత్, నరోతం రెడ్డి, బ్రహ్మం, ప్రవీణ్, రామ్, సంజీవ్, సంపత్, సంతోష్, కనుకయ్య, అరుణ్, హరీష్, రాజేష్, రమేష్, రాజు, రోమన్ రాజు, వెంకటేష్, కుమార్, మ్యకల కుమార్, వంశీ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

## – డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి



**చొప్పదండి,జూన్13 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు చదువుతోపాటు క్రిడల పట్ల ఆసక్తి చూపి భావి భారత పౌరులుగా ఎదగాలని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. గత నెల రోజులుగా చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో వాలీబాల్ ఉచిత శిక్షణ శిబిరం నిర్వహించారు. శిబిరంలో విద్యార్థులు సుమారు 30 మంది పాల్గొన్నారు. శనివారం ఉచిత వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం కు పద్మాకర్ రెడ్డి హాజరై విద్యార్థులకు మెడల్ లు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెం పొందుతుందని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపి జిల్లా, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో రాణించాలని అన్నారు. గత నెల రోజులుగా పట్టణంలో నిర్వహిస్తున్న ఉచిత వాలిబాల్ శిక్షణ శిబిరంకు హాజరైన విద్యార్థులను, శిక్షకులు శ్రవణ్ కుమార్, చంద్రమౌళిలను అభినందించారు. కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు బొడిగె వెంకటేష్, మేడి శంబయ్య, యామ మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి..

**ముత్తారం జూన్ ,13 (ప్రజాజ్యోతి)** మండలంలోని ఓడేడు గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత కిషన్ రెడ్డి. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఓడేడు గ్రామంలో శనివారం రోజు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న 100 రోజుల కూలీలకు గ్రామ సర్పంచ్ పోతుపెద్ది కవిత రెడ్డి మరియు ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్ ఆధ్వర్యంలో చల్లని మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధి కూలీలకు ఆరోగ్యం, సంక్షేమం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మండుటెండల్లో పనిచేసే కూలీలు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పని నిర్వహించే విధంగా సూచనలు చేసి చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధి కూలీల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు మొగిలి లక్ష్మీ , ఫీల్డ్ అసిస్టెంట్ రత్న సురేష్, గ్రామ సిబ్బంది కరోబర్ అక్కపాక ప్రభాకర్ కూలీలు పాల్గొన్నారు.



# సమాజ సేవకు గుర్తింపు.. మహానంది పురస్కారాలు అందుకున్న గోపి, శ్రీకాంత్



**జమ్మికుంట, జూన్13 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జమ్మికుంట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన శ్రీ సాయినాథ్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బోరాల గోపి, ప్రధాన కార్యదర్శి బలబత్తుల శ్రీకాంత్‌ల కు ప్రతిష్ఠాత్మక మహానంది పురస్కారాలు ప్రదానం చేశారు. గత 25 ఏళ్లుగా సమాజ సేవలో భాగంగా పలు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు విశేష సేవలందిస్తున్నందుకు వీరిని పురస్కారాలకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ యువతను సేవా కార్యక్రమాల వైపు ప్రోత్సహిస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగుతున్న వారి సేవలను పలువురు కొనియాడారు. అవార్డు గ్రహీతలు తమ సేవలను గుర్తించి సత్కరించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కందారపు రాజేష్‌తో పాటు సభ్యులు సభ్యులు తుమ్మ రాజేష్, ఆకుల సురేష్, గుత్తికొండ శ్రీధర్, లడే శ్రీకాంత్, అనిల్, రాజు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.

# చొప్పదండి జెడ్ పి హెచ్ ఎస్ లో బిజెపి స్వచ్ఛత కార్యక్రమం





**చొప్పదండి, జూన్ 13(ప్రజా జ్యోతి):** ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని, బీజేపీ జాతీయ నాయకత్వం పిలుపు మేరకు చొప్పదండి బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో శనివారం “మన బడి -- మన బాధ్యత”, “స్వచ్ఛత అభియాన్” కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లాకోశాధికారి వైద రామానుజం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉదయం ‘టిఫిన్ బైఠక్’ నిర్వహించిన అనంతరం, పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా రామానుజం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిశుభ్రత, విద్యార్థుల పునఃచేరిక, విద్యాభివృద్ధి పై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,13 వ వార్డ్ కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్,పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్, బీజేవైఎం జిల్లా నాయకులు మంచికట్ల మల్లేశ్,సమర్ రెడ్డీ, ఉపాధ్యక్షుడు తాడూరి రామకృష్ణ,అర్ధవెల్లి శ్రీనివాస్,కోటగిరి ప్రశాంత్,అనుకారి సాయికృష్ణ, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గంగు సంపత్,మహిళ మోర్చ అధ్యక్షురాలు పెంచికాల రమదేవి,ఓబిసి మోర్చా అధ్యక్షుడు అమరగొండ తిరుపతీ,కిసాన్ మోర్చా అధ్యక్షుడు ,మనిష్ రెడ్డి, ఎగురుల అంజయ్య,అనుమాండ్ల కోటేశ్ ,సిరిపురం గంగారం,జాగిరి రాజేందర్ ,పోనాల అజయ్ తో పాటు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రమదానం చేశారు.

# ఘనంగా అమ్మ భగవాన్. కళ్యాణ మహోత్సవ. వేడుక



కాల్వ శ్రీరాంపూర్ జూన్ (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. హరిహర దేవస్థానంలో అమ్మ భగవాన్ భక్తులు .నార్ల రాజన్న కుటుంబం ఆధ్వర్యంలో శనివారం రోజున .అమ్మ భగవాన్ వివాహ మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా.నిర్వహించారు ఈ కార్యక్రమానికి వచ్చిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి .వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వీణ సదయ్య. సర్పంచ్ బంగారు రమేష్. ఉపసర్పంచ్ గోలి సుధాకర్ తదితరులను. నార్ల రాజన్న కుటుంబ సభ్యులతో పాటు అమ్మ భగవాన్ భక్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. సర్పంచులు మోహన్ కొమురయ్య అమ్మ భగవాన్ భక్తులు నార్ల సంపత్ నార్ల మల్లేష్ శ్రీనివాస రెడ్డి బోయిని సదానందం అమ్మ భగవాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘ పాలకవర్గానికి సన్మానం



చొప్పదండి, జూన్ 13 (ప్రజాజ్యోతి): చొప్పదండి పట్టణంలోని చేనేత సహకార సంఘం నూతన అధ్యక్షునిగా బుర్ల రాజేశం ఏకగ్రీవంగా ఎన్నికైనందున పద్మశాలి కుల సంక్షేమ సంఘం, పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఆయా స ంఘాల అధ్యక్షులు పచ్చునూరి తిరుపతి, అనుమాండ్ల సత్యం అధ్య క్షునితోపాటు పాలకవర్గానికి పద్మశాలి కండువాలతో సత్కరించి అభినందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పిటిసి సాంబయ్య హాజరయ్యారు. మాజీ ఎంపీటీసీ ఎలిగేటి తిరుపతి, మాజీ కౌన్సిలర్ మల్లేశం, కుల సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల జగన్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు కళ్యాణపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తాడి చెట్టెక్కి ప్రమాదానికి గురైన గీత కార్మికుడు



రామగిరి, జూన్ 13 (ప్రజాజ్యోతి) : పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో తాటి చెట్టెక్కిన గీత కార్మికుడు తాటి సురేష్ (43) ప్రమాదవశాత్తు జారి కిందపడటంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. వృత్తి నిర్వహణలో భాగంగా చెట్టు ఎక్కుతుండగా ఈ ఘటన చోటు చేసుకోగా, స్థానికులు వెంటనే స్పందించి అతడిని చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సురేష్ ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని ఆర్థిక సాయం అందించాలని గ్రామస్తులు, గౌడ కులస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రాణాలను పణంగా పెట్టి జీవనం సాగించే గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గీత కార్మికులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పై విమర్శలు అనుచితం


**-ఏనుగు రవీందర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలి**

**- చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్**



చొప్పదండి, జూన్13(ప్రజాజ్యోతి): ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అవాస్తవ, నిరాధార, రాజకీయ దురుద్దేశపూరిత వ్యాఖ్యలను చొప్పదండి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ తీవ్రంగా ఖండించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ డైరెక్టర్లతో కలిసి మాట్లాడారు. ఒకప్పుడు మాజీ ఎమ్మెల్యే రవిశంకర్‌పై తీవ్ర ఆరోపణలు చేసిన కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి, ఇప్పుడు అదే నాయకులకు వత్తాసు పలుకుతూ వారిని గెలిపిస్తానని చెప్పడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోందన్నారు. గతంలో రవిశంకర్ పై పెద్ద అవినీతిపరుడని ప్రతి పనికి వెలకట్టి అడుగుతాడని ఆరోపించిన జీవన్ రెడ్డి, నేడు ఆయనకు మద్దతుగా మాట్లాడటం రాజకీయ అవకాశవాదానికి నిదర్శనమని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం, హేళన చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రెండు సార్లు ఓడిపోయినా మొక్కవోని దీక్షతో, పట్టుదలతో ప్రజా సేవకే అంకితం అవుతూ, ప్రజా సమస్యలపై కొట్లాడి మూడవసారి ఘన విజయం సాధించి ప్రజల మనిషిగా పేరొందుతున్న మేడిపల్లి సత్యంపై ఇష్టానుసారంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఏనుగు రవీందర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలని, ప్రజా క్షేత్రంలో ఒక ప్రజాప్రతినిధి కావడానికి పడే కష్టాలు నీకు తెలియవని అన్నారు. దమ్ముంటే ప్రజా క్షేత్రంలో గెలిచి మాట్లాడాలని చురకలు అంటించారు. తమ నాయకుడిపై మాట్లాడే ముందు బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో ఏ విధంగా వ్యవహరించి ఓట్లు అడిగారో గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ఒక సాధారణ కార్యకర్త స్థాయి నుండి, ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని కుటుంబం నుండి వచ్చిన మేడిపల్లి సత్యం కష్టపడి ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ, అంచెలంచెలుగా ఎదుగుతూ శాసనసభ్యుడిగా, డిసిసి అధ్యక్షుడిగా ఎదిగారని, అలాంటి నాయకుడ్ని విమర్శించే ముందు ఆత్మ విమర్శ చేసుకోవాలని అన్నారు. ఏనుగు రవీందర్ రెడ్డి ది ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను విమర్శించే స్థాయి కాదని, స్థాయికి మించిన వ్యాఖ్యలు చేస్తే ప్రజల్లో జోకర్‌గా మిగిలిపోవడం ఖాయమని అన్నారు. ప్రజలు అన్నీగమనిస్తున్నారని, రాజకీయ ప్రయోజనాల కోసం నిన్న ఒక మాట, నేడు మరో మాట మాట్లాడే నాయకుల నిజస్వరూపాన్ని ప్రజలు బాగా అర్థం చేసుకున్నారని అన్నారు. చొప్పదండి నియోజకవర్గ రైతన్నల కోసం ఎమ్మెల్యే రాత్రనక, పగలనక వడ్ల కొనుగోలు, మక్కల కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ అధికారులను సమన్వయ పరుస్తూ లారీల కొరత ఉన్న ,ఇంకే రకమైన ఇబ్బందులు ఉన్న నేనున్నా అంటూ ముందుకు వచ్చి సమస్యలు తీరుస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేనితనం బి ఆర్ ఎస్ వారిదని, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనిచేస్తున్నారని, వ్యక్తిగత విమర్శలు, అసత్య ప్రచారాలతో ప్రజల మద్దతును పొందలేరని ప్రతిపక్ష నాయకులు గుర్తించాలని అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే కొరకు అవసరమైతే ప్రాణాలు ఇచ్చే కార్యకర్తలు ఉన్నారని కొత్తూరి మహేష్ చెప్పారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేందర్, చుప్ప శ్రీనివాస్, పేరుమాండ్ల రవీందర్, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, పత్తిపాక నరేష్, చిలుక సంజీవ్, సాంబయ్య పాల్గొన్నారు.

# ఇంటి నిర్మాణ అనుమతి మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి



ధర్మారం, జూన్ 13 (ప్రజా జ్యోతి న్యూస్): ధర్మారం మండల కేంద్రానికి చెందిన గుమ్ముల పద్మ తన ఇంటి నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తాను బెస్త సామాజిక వర్గానికి చెందిన నిరుపేద మహిళనని, కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని బొమ్మారెడ్డిపల్లి శివారులో సర్వే నంబర్ 178/3/2లో రెండు గుంటల భూమిని కొనుగోలు చేసి అక్కడ నివాసం ఉంటున్నట్లు తెలిపారు. అదే స్థలంలో శాశ్వత నివాస గృహం నిర్మించుకునేందుకు సంబంధిత అధికారులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నప్పటికీ, 30 రోజులకు పైగా గడిచినా ఇప్పటివరకు అనుమతి మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తన స్థలానికి సంబంధించిన హద్దులు స్పష్టంగా ఉన్నప్పటికీ, గతంలో అధికారులు ఇతరులకు నిర్మాణ అనుమతులు మంజూరు చేశారని, అయితే తన దరఖాస్తును మాత్రం పెండింగ్‌లో ఉంచారని ఆరోపించారు. నా స్థలం హద్దులు పుస్కూరి శ్రీనాథ్ రావు కు హద్దులు వేసి అక్కడ భూమి లేకున్నా అతని భూమి చెరువులో ఉండగా అతని సర్వే నం. 178/1అ /ఆ/1/1/1కాగా నా సర్వే నంబర్ పై ఉన్న నా భూమికి. అప్పటి కార్యదర్శి, కారోబార్ లు కలిసి పూస్కూరి శ్రీనాథ్ రావు కు పర్మిషన్ పర్మిషన్ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ధర్మారం ప్రాంతంలో పలువురు వ్యక్తులు ప్రభుత్వ భూములపై కూడా పట్టాలు పొంది నిర్మాణ అనుమతులు పొందిన సందర్భాలు ఉన్నాయని పేర్కొన్నారు. అనుమతి లేకపోవడంతో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గుమ్ముల పద్మ తెలిపారు. అధికారులు తన దరఖాస్తును సానుకూలంగా పరిశీలించి ఇంటి నిర్మాణానికి అవసరమైన అనుమతులు మంజూరు చేసి న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు..



ముత్తారం జూన్ ,13 (ప్రజా జ్యోతి) అడవి శ్రీరాంపూర్ తాజా మాజీ ఎంపిటీసీ దొడ్డ గీతా రాణి సోదరుడు ఎలిమిళ్ళ సమ్మయ్య ఇటీవల హుజురాబాద్ లో మరణించగా వారి కుటుంబాన్ని అడవి శ్రీరాంపూర్ గ్రామ సర్పంచ్ కొట్టే ఉపేందర్ అన్నపూర్ణ పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీని పమర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దామ మదన్ , విరగోని అంజి, మార్త మహేందర్, మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోడేటి. శశి కుమార్, రామ్ రాజయ్య. ఓడేడు గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి చంద్రమౌళి, యూత్ కాంగ్రెస్ నాయకుడు లక్కం రాజు పాల్గొన్నారు..

# మా పిల్లలు ప్రభుత్వ బడికే..

## - బడిబాటలో ప్రజాప్రతినిధుల ఆదర్శ నిర్ణయం



ధర్మారం, జూన్13 (ప్రజా జ్యోతి న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'బడిబాట' కార్యక్రమంలో భాగంగా ధర్మారం మండలంలోని పెరుకపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తామని ప్రకటించి ఆదర్శంగా నిలిచారు. శనివారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికీ తిరిగి విద్యార్థుల చేరికలపై విస్తృత ప్రచారం చేపట్టింది. ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లి కూలీలతో సమావేశమై ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను వివరించారు. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, ఆంగ్ల మాధ్యమ బోధన, డిజిటల్ తరగతులు వంటి సౌకర్యాలపై కరపత్రాలు, బ్యానర్ల ద్వారా అవగాహన కల్పించారు. బడి ఈడు పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొల్ల కృష్ణ, ఉప సర్పంచ్ మొట్టె తిరుపతి, వార్డు సభ్యులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివిస్తామని కూలీల సమక్షంలో ప్రకటించారు. ప్రజాప్రతినిధుల ఈ నిర్ణయాన్ని కూలీలు హర్షిస్తూ, తాము కూడా తమ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో నూటికి నూరు శాతం విద్యార్థుల చేరికలే లక్ష్యంగా ప్రతి ఇంటిని సందర్శిస్తున్నామని మండల విద్యాధికారి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్ల కృష్ణ, ఉప సర్పంచ్ మొట్టె తిరుపతి, ఏపీసీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం స్వామి నాయక్, అంగన్‌వాడీ టీచర్ పద్మ, వీవోఏ సుమలత, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య... కొత్తపల్లి లో బడిబాట



జమ్మికుంట, జూన్13 ( ప్రజాజ్యోతి ): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజూమ్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత యూనిఫామ్‌లు, మధ్యాహ్న భోజనం, పాఠ్యపుస్తకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన, క్రీడలు, జనరల్ నాలెడ్జ్ అభివృద్ధికి ప్రత్యేక శిక్షణ, వివిధ పోటీ పరీక్షల నిర్వహణ జరుగుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి అందుబాటులో ఉన్న సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్ఐ కార్యాలయన్ని సీపీ ఆకస్మిక తనిఖీ



కరీంనగర్ క్రైం, జూన్ 13, ప్రజాజ్యోతి: కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శనివారం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీస్ హెడ్ క్వార్టర్స్‌తో పాటు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ల (ఆర్ఐ) కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లోని వివిధ విభాగాలను సందర్శించి, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. హెడ్ క్వార్టర్స్‌లో సిబ్బంది నామినల్ రోల్స్‌ను పరిశీలించిన సీపీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న సిబ్బంది వివరాలపై ఆరా తీశారు. అనంతరం సిబ్బంది ఆడిట్, వివిధ విభాగాలకు విధుల కేటాయింపు ప్రక్రియపై అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ప్రతి ఉద్యోగికి సమానంగా, పారదర్శకంగా విధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ పోలీస్ శాఖలో అంతర్గత పరిపాలన, రికార్డుల నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. సిబ్బంది హాజరు, విధుల కేటాయింపుల్లో ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పక్కాగా నిర్వహించాలని సూచించారు. విధుల నిర్వహణలో జవాబుదారీతనం లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీ కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు రజినీకాంత్, జానిమియా, కిరణ్ కుమార్, ఆర్ఎస్ఐలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 41 సార్లు రక్తదానం చేసిన యువకుడు



చొప్పదండి, జూన్13 (ప్రజాజ్యోతి) చొప్పదండి మండల భూపాలపట్నం గ్రామానికి చెందిన గొల్లపెల్లి నరేశ్ ఇప్పటికీ 41 సార్లు రక్తదానం చేసి ఎంతోమంది ప్రాణాలు కాపాడడం పట్ల పలువురు అభినందించారు. అత్యవ సర సమయాల్లో రక్తదానం చేస్తూ, ప్రతి మూడు నెలలకి ఒకసారి క్రమం తప్పకుండా రక్తదానం చేస్తున్నట్లు నరేష్ తెలిపారు. అదే విధంగా ప్రత్యేక రోజు ల్లోనూ రక్త దాన శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కొత్త రక్త దాతలను తయారు చేస్తున్నట్లు చెప్పారు. జూన్ 14 వరల్డ్ బ్లడ్ డోనర్స్ డే సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తాన్ని అందించడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అన్నారు. యువత కూడా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్త దానం చేయాలని సూచించారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి



తిమ్మాపూర్, జూన్13( ప్రజాజ్యోతి )మండలంలోని ను స్తులాపూర్ గ్రావ ానికి చెందిన గుజేట్టి శ్రీనివాస్ అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయన శనివారం ఉదయం గ్రామంలో కూలీ పనికి వెళ్లగా పని చేస్తుండగా అస్వస్తకు గురి కా వడంతో స్థానికులు ఇంటికి తీసుకెళ్లారు. స్థానిక వైద్యుడు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. శ్రీనివాస్ కి భార్య కూతురు.. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్కు ఇల్లు కూడా లేకపో వడంతో ఆ ఇంటి ఓనర్ కార్యక్రమాలకు ఒప్పుకోక పోవడంతో వారి బంధువుల ఇంటిముందు టెంటు వేసి కార్యక్రమాలు చేస్తున్నా రు. ప్రభుత్వం శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని కుటుంబ సభ్యులు గ్రామస్తులు కోరుతున్నారు

## మోడీ స్ఫూర్తితో మన బడి మన బాధ్యత



రాజన్న సిరిసిల్ల జున్ 13 (ప్రజాజ్యోతి) మోడి స్ఫూర్తి తో మన బడి మన బాధ్యత కార్యక్రమం శనివారం కుసుమ రామయ్య ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛత కార్యక్రమం కేంద్రమంత్రి బండి సంజయ్ నిర్వహించారు చీపురు పట్టి నీళ్ల పైపుతో క్లీన్ తరగతిని చేశాడు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ 12 సంవత్సరాల పరిపాలన పూర్తయినందువల్ల ఈనెల 21 తారీకు వం–కు ప్రతి పాఠశాలలో స్వచ్ఛ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చప్పారు పాఠశాలలో మన వంతు బాధ్యతగా 21 తారీకు వరకు పాఠశాల స్వచ్ఛత కార్యక్రమం చేస్తామని తెలియజేశారు అదేవిధంగా గత సంవత్సరం ఇచ్చినట్టుగానే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి చదువుతున్న బాలబాలికలకు 20వేల సైకిళ్లు పంపించేస్తామని తెలియజేశారు దాంతోపాటు పరీక్ష ఫీజు కూడా చెల్లిస్తానని తెలియజేశాం

## జమ్మికుంట బాలికల పాఠశాలలో బీజేపీ స్వచ్ఛత కార్యక్రమం



**జమ్మికుంట,జూన్13 ( ప్రజాజ్యోతి ):** ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో బీజేపీ నాయకులు స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని చెత్త, కలుపు మొక్కలను తొలగించి పరిశుభ్రత పనులు చేపట్టారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యానికి, క్రమశిక్షణకు దోహదపడుతుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పట్టణ అధ్యక్షుడు జీడీ మల్లేష్, ఎస్సీ మోర్చా నాయకుడు ఠాకూర్ రాజేష్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



**ధర్మారం,జూన్ 13(ప్రజా జ్యోతి న్యూస్):** ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామంలోని స్మశాన వాటికను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుభ్రపరిచారు. గ్రామ సర్పంచ్ కొడారి మంగ, ఉప సర్పంచ్ తమ్మడవేణి రాజయ్య ఆధ్వర్యంలో స్మశాన వాటిక పరిసర ప్రాంతాన్ని చదును చేయించడంతో పాటు చెత్తాచెదారాన్ని తొలగించి, పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. స్మశాన వాటికను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకంపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటు



**గంగాధర జూన్ 13: (ప్రజా జ్యోతి):** మండలంలోని వెంకంపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్సై బి. వంశీ కృష్ణ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఎస్ఐ బి. వంశీ కృష్ణ ను సర్పంచ్ గుండ వేణి లావణ్య – తిరుపతి శాలువాతో సత్కరించారు. గ్రామ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ లక్ష్యంగా ఈ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పిట్టలపల్లి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన 4 సీసీ కెమెరాలు, వెంకంపల్లి గ్రామంలోని ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మరో 3 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం సభ్యులు, కార్యదర్శి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ గడ్డ కాంగ్రెస్ పార్టీ అడ్డా...

- సర్ పై హుజూరాబాద్ లో బీఎల్ఏ లకు ప్రత్యేక అవగాహన సదస్సు..
- హరీష్‌రావు వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన వొడితల ప్రణవ్
- కౌశిక్ రెడ్డి రాజీనామా చేసి రా.. నీ సత్తా ఏంటో మా సత్తా ఏంటో. చూపిస్తా



**జమ్మికుంట, జూన్13 ( ప్రజాజ్యోతి ):** బై ఎలక్షన్ తర్వాత హుజురాబాద్ అభివృద్ధికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం రూపాయి కూడా కేటాయించలేదని,ఇక్కడున్న కౌశిక్ రెడ్డి పిచ్చి లేసినట్టు ప్రవర్తిస్తునాడే తప్ప అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శనివారం రోజున హుజురాబాద్ పట్టణంలో ప్రతాప సాయి గార్డెన్ లో సర్ పై బిఎల్ఏ లకు అవగాహన సదస్సు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం,సుడా చైర్మెన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ సర్ పై జాగ్రత్తగా ఉండాలని,ఓటరు నమోదు జాబితా తొలగించే,జతచేర్చే క్రమంలో అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. హుజురాబాద్ ఇకపై కాంగ్రెస్ అడ్డా అని దానికి ఉదాహరణ హుజురాబాద్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగిరిందని,సర్పంచుల స్థానంలో మొదటి స్థానం,ఎంపీలో,ఎమ్మెల్సీ లో ముందు స్థానంలో ఉన్నామని ఇకపై హుజురాబాద్ లో ఏ ఎన్నిక వచ్చినా కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని,వడ్ల,మక్కల కొనుగోలుపై అబద్ధాలు చెప్పారని జమ్మికుంట మార్కెట్ లో సుమారు లక్ష క్వింటాళ్ల పై చిలుకు మక్కలు కొనుగోలు చేశామని,చివరి గింజ వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేశామని ఇది మా ప్రభుత్వ పనితీరు అని అన్నారు. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్సీగా ఏం పని చేశాడో,ఎన్ని నిధులు తీసుకొచ్చావో చెప్పే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. కనీసం ఉప ఎన్నికల్లో ఇచ్చిన పనులు,ప్రొసీడింగ్స్ కూడా పూర్తి చేయలేదని ఉప ఎన్నిక తర్వాత 2న్నర సంవత్సరాల్లో వారి ప్రభుత్వమే ఉంది అయిన వారు ఇక్కడ అభివృద్ధికి నిధులు మంజూరు చేపించలే దని,ఎమ్మెల్సీగా,విప్ గా,ఎమ్మెల్యేగా హుజురాబాద్ అభివృద్ధికి తట్టెడు మట్టి కౌశిక్ రెడ్డి తీయలేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులను ఆదుకున్నామని 10 సంవత్సరంలో చేసిన రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒకే సంవత్సరంలో చేశామని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నీళ్లు మాయం,నిధులు మాయం,అప్పుల కుప్పగా చేశారని 2 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో రైతు సంక్షేమం,అభివృద్ధి కాంక్షించినదని అన్నారు. ఉనికి కాపాడుకోవడం కోసమే మాట్లాడుతున్నారు తప్ప ప్రజల్లో ప్రజాబలం బిఆర్ఎస్ కి లేదని అన్నారు. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిందే కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. రాజకీయాల కోసమే దళిత సోదరులను వాడుకున్నారని గత ప్రభుత్వం 2 ఏళ్లు అధికారంలో ఉన్నా ఎందుకు పూర్తి స్థాయిలో దళిత బంధు నిధులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డినీ ప్రజలు తిరస్కరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, వైస్ చైర్ పర్సన్ అంజలి,కౌన్సిలర్లు,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ లు,డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,దేవాలయ చైర్మెన్ లు,అన్ని మండలాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,మహిళా అధ్యకురాల్లు,జిల్లా ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,మైనారిటీ నాయకు లు, సేవాదళ్, బ్లాక్ కాంగ్రెస్,అనుబంధ సంఘాలు,యువజన కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా ఇంచార్జీలు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మనబడి - మన బాధ్యత






**భీమారం జూన్13 ప్రజా జ్యోతి** కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "మనబడి – మన బాధ్యత" కార్యక్రమాన్ని భీమారం మండలంలో నిర్వహించారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. భీమారం మండల బీజేపీ శాఖ తరపున నాగం శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా రాగోజీపేట, వెంకట్రావుపేట, మోత్కరావుపేట, గోవిందరం, దేశాయిపేట, రాజలింగంపేట, మన్నెగూడెం, ఈదుల లింగంపేట, రంగాపూర్ గ్రామాల పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాల ఆవరణలు, తరగతి గదులను ఊడ్చి, కడిగి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కారండ్ల మధుకర్, పార్లమెంట్ కో–కన్వీనర్ క్యాతం దశరథ్ రెడ్డి, సర్పంచ్‌లు, సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాచాపూర్ లో మనబడి - - మన బాధ్యత కార్యక్రమం



**మేడిపల్లి జూన్ 13 ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం మాచాపూర్ గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో "మనబడి -- మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచేందుకు శ్రమదానం చేసి, విద్యార్థులకు పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలల అభివృద్ధి, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బోయిని రఘు, పెద్దిరాజం, శంకర్, రాజేందర్, లక్ష్మీరాజం, నరసయ్య, రాజారెడ్డి, శంకర్, బబ్లు, అనుదీప్, నర్సయ్య, మహేష్, రాజేశం, రాకేష్, మనోజ్, అభి, రస్వంత్ తదితరులు పాల్గొన్నారు.




# 'ప్రైవేటు' దోపిడీ

## ప్రైవేట్ విద్యాసంస్థల్లో అడ్డగోలు ఫీజులు

- తల్లిదండ్రులపై పెరుగుతున్న ఆర్థిక భారం
- అడ్మిషన్ ఫీజుల పేరిట 10 నుండి 15వేల వరకు వసూళ్లు
- కార్పొరేట్ మాటున లక్షల్లో ఫీజుల వసూళ్లు - పుస్తకాల విక్రయాల్లో భారీ వ్యాపారం
- డ్రెస్ కోడ్ పేరుతో వస్త్ర వ్యాపారులతో కుమ్మక్కు?

**కరీంనగర్ బ్యూరో,జూన్ 13 (ప్రజాజ్యోతి )** విద్యను సమాజ అభివృద్ధికి మూలస్తంభంగా భావించినప్పటికీ, ప్రస్తుతం అనేక ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చేశాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అడ్మిషన్ల సీజన్ ప్రారంభం కాగానే ఫీజుల పేరిట భారీ వసూళ్లు, పుస్తకాల అమ్మకాలు, యూనిఫాం కొనుగోళ్లలో నిబంధనలు, నగదు లావాదేవీలు తల్లిదండ్రులకు తలనొప్పిగా మారుతున్నాయి.

**అడ్మిషన్ ఫీజుల పేరిట 10 నుండి 15 వేల వరకు వసూళ్లు?**

ట్యూషన్ ఫీజులకు అదనంగా అడ్మిషన్ ఫీజు, రిజిస్ట్రేషన్ ఫీజు, ప్రాసెసింగ్ ఫీజు, డెవలప్‌మెంట్ ఫీజు వంటి పేర్లతో రూ. 10 వేల నుంచి రూ. 15 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఈ మొత్తం ఇంకా ఎక్కువగా ఉంటోందని తల్లిదండ్రులు చెబుతున్నారు. విద్యార్థిని చేర్చుకునే ప్రక్రియలో ఈ రుసుములు తప్పనిసరిగా చెల్లించాల్సిందేనని ఒత్తిడి చేయడం వల్ల తల్లిదండ్రులు అప్పులు చేసి అయినా ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

**పుస్తకాల విక్రయాల్లో భారీ వ్యాపారం**

ప్రతి విద్యాసంస్థ తమ సొంత పుస్తకాలు, వర్క్‌బుక్స్, అసైన్‌మెంట్ మెటీరియల్, ప్రాక్టీస్ బుక్స్ పేర్లతో వేల రూపాయల ప్యాకేజీలను విద్యార్థులకు విక్రయిస్తోంది. మార్కెట్లో తక్కువ ధరలకు లభించే పుస్తకాలను కొనుగోలు చేసే అవకాశం లేకుండా విద్యాసంస్థలే విక్రయ కేంద్రాలుగా మారుతున్నాయి.

కొన్ని చోట్ల పుస్తకాల కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, విద్యార్థులు తప్పనిసరిగా అక్కడే కొనుగోలు చేయాలని సూచిస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

**డ్రెస్ కోడ్ పేరుతో వస్త్ర వ్యాపారులతో కుమ్మక్కు?**

యూనిఫాం కొనుగోలు విషయంలో కూడా తల్లిదండ్రులకు స్వేచ్ఛ లేకుండా పోతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని విద్యాసంస్థలు నిర్దిష్ట దుకాణాల నుంచే యూనిఫాం, షూస్, టైలు, బెల్టులు కొనుగోలు చేయాలని సూచిస్తున్నాయి. దీంతో సాధారణ మార్కెట్ ధరల కంటే అధిక ధరలు చెల్లించాల్సి వస్తోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యాసంస్థలు, వస్త్ర వ్యాపారుల మధ్య అవగాహనతో ఈ వ్యవహారం నడుస్తోందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**జీఎస్టీ బిల్లులు లేకుండా నగదు వసూళ్లు?**




చాలా విద్యాసంస్థల్లో ఫీజులు, పుస్తకాలు, యూనిఫాంల కొనుగోళ్లకు సరైన జీఎస్టీ బిల్లులు ఇవ్వడం లేదని తల్లిదండ్రులు చెబుతున్నారు. డిజిటల్ చెల్లింపుల సౌకర్యం ఉన్నప్పటికీ నగదు రూపంలోనే ఫీజులు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఫీజు చెల్లించిన తర్వాత సాధారణ రసీదులు మాత్రమే ఇచ్చి, పూర్తి పన్ను వివరాలు ఉన్న బిల్లులు ఇవ్వకపోవడం వల్ల పారదర్శకతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**నో డిజిటల్ పేమెంట్స్.. నగదు చెల్లింపులకే ప్రాధాన్యత**

ప్రభుత్వం డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహిస్తున్నప్పటికీ, కొన్ని విద్యాసంస్థలు ఇప్పటికీ నగదు చెల్లింపులకే ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఆన్‌లైన్ చెల్లింపులపై అదనపు చార్జీలు విధించడం లేదా నగదు చెల్లించాలని సూచించడం వంటి ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఇది ఆర్థిక లావాదేవీల పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.

**మామూళ్ల మత్తులో సంబంధిత అధికారులు**

విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు, జిల్లా విద్యాధికారులు, వాణిజ్య పన్నుల శాఖ ఉన్నప్పటికీ ఫీజుల నియంత్రణలో ఆశించిన స్థాయిలో పర్యవేక్షణ కనిపించడం లేదని తల్లిదండ్రుల సంఘాలు విమర్శిస్తున్నాయి. ప్రతి సంవత్సరం ఫీజుల పెంపుపై ఫిర్యాదులు వచ్చినప్పటికీ సమగ్ర తనిఖీలు, కఠిన చర్యలు చాలా అరుదుగా కనిపిస్తున్నాయని వారు అంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలు లాభాపేక్షతో వ్యవహరిస్తున్నాయనే ఆరోపణలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఫీజుల దోపిడీ, పుస్తకాల అమ్మకాలు, యూనిఫాం వ్యాపారాలపై సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. విద్య సేవగా కొనసాగాలే గానీ, సాధారణ కుటుంబాలకు భరించలేని భారంగా మారకూడదని తల్లిదండ్రులు కోరుతున్నారు

